

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



రైతు బజార్లలో సాధారణ ధరలకే

## టమాటా, ఉల్లి

- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
- మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్లకు సరఫరా
- పెరుగుతున్న ధరలను నియంత్రించాలి
- అధికారులతో మంత్రి అత్యవసర సమీక్ష

4



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- త్వరలో నూతన పెంఛన్లు మంజూరు
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- మంత్రి డోలా స్పష్టీకరణ

2







# మోదీజీ.. ధన్యవాదాలు!

- పోలవరం సవరించిన అంచనాలకు కేంద్రం ఆమోదం
- ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు సుదీర్ఘ భేటీ
- రాష్ట్రంలో చేపట్టాల్సిన ప్రాజెక్టులపైనా నివేదిక సమర్పణ
- ఉదారంగా నిధులివ్వాలంటూ ప్రధానికి వినతి
- కేంద్రం పరిధిలో చేయదగిన సాయం చేస్తామన్న మోదీ
- ఏపీకి ఆర్థిక సాయంపై కేంద్రం భరోసా
- బాబును అధికారిక నివాసంలో కలిసిన రైల్వేమంత్రి
- విశాఖ రైల్వేజోన్ ఏర్పాటుపట్ల సీఎం ధన్యవాదాలు
- డిసెంబరులో శంకుస్థాపనకు అవకాశముందన్న సీఎం
- నేడు నలుగురు కేంద్రమంత్రులతో విడివిడిగా భేటీలు

2లో

రెండురోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు -తొలిరోజే రాష్ట్రానికి శుభవార్తలు చెప్పారు. ప్రధాని మోదీతో ఫలప్రదమైన చర్చలు సాగాయంటూ ట్వీట్ చేసిన చంద్రబాబు -పోలవరం సవరించిన వ్యయ అంచనాలకు కేంద్ర కేబినెట్ ఆమోదించిన విషయాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రధానికి వివరించి.. ఏపీ ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిళ్లను అధిగమించడానికి కేంద్రంనుంచి భరోసా తీసుకున్నట్టు ప్రకటించారు. అమరావతికి ప్రధాని మోదీ మద్దతు లభించడం ఏపీకొక శుభపరిణామం. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తోనూ భేటీ అయిన చంద్రబాబు -రాష్ట్రవ్యాప్తంగా వివిధ దశల నిర్మాణాల ప్రాజెక్టుల్లో రైల్వే శాఖ రూ.73,743 కోట్లు పెట్టుబడి పెడుతుందని వెల్లడిస్తూ.. వైష్ణవ్‌కు ధన్యవాదాలు ప్రకటించారు. ఏపీలో హౌరా-చెన్నై మధ్య 4 లైన్, 73 స్టేషన్ల ఆధునీకరణ, మరిన్ని లోకల్ రైళ్లు ఈ ప్రాజెక్టుల్లో ఉండబోతున్నాయి. డిసెంబరు నాటికి విశాఖ కొత్త రైల్వే జోన్ శంకుస్థాపన ఉంటే అవకాశముందంటూ రైల్వే మంత్రితో భేటీ అనంతరం ముఖ్యమంత్రి ప్రకటించడం గొప్ప పరిణామం. ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్స్, కమ్యూనికేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయడానికి భారతీయ రైల్వేతో భాగస్వామ్యం కోసం రాష్ట్రం ఎదురుచూస్తోందంటూ రైల్వే మంత్రికి తన అభిమతాన్ని వెల్లడించారు సీఎం చంద్రబాబు.

# ఇచ్చిన మాట తప్పను..!



- యువగళం హామీలన్నీ అమలు చేస్తాం
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- చిన్న దేవాలయాలకు పెద్ద సాయం
- ధూప, దీప నైవేద్య సాయం రూ.10 వేలకు పెంపు
- ఇది అందరి క్షేమం కోరే మనసున్న మంచి ప్రభుత్వం

- వివరాలు 3 లో..

వన్య ప్రాణుల రక్షణ

# మనిషి బాధ్యత



- వసుధైక కుటుంబంలో సమస్త జీవకోటి భాగమే
- పురాణాలు, వేదాలు, ఇతిహాసాలు చెబుతున్నది ఇదే
- మనిషి ఆధారపడిన జీవుల్ని రక్షిస్తేనే మానవ మనుగడ
- పర్యావరణ పరిరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణపై అందరూ ఆలోచించాలి
- వన్యప్రాణి వారోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఉద్బోధ

4

పెళుసుపాళ్ళు వేసినాడు
అంబటోళ్ల రాంబాబు!
జనత్వాల వేడుకల్లో
జబరదొళ్ళ పురాణం!?

అధికారపు పీఠమెక్కి
వేసినావు.. వెర్రివేషాలు!
అవే వీరు అందరికీ
అనుకుంటివా.. వైభోగాలు!?

గాలిమాటలిరుదుకో
నిజాలుంటే బయట పెట్టు!
లేనిపోని నిందలన్నీ
జబ్బరైనా.. కట్టిపెట్టు!

కోట్లు కోట్లు కొట్టుకొళ్ళి
లక్షలంటు నిందలేల..!
మాటేమీ మింగుకళ్లి
జగనే ఆటలాలు యేల!?

-జనచేతన

గుడిలో ఇత్తడి సామాన్లు కొట్టేసిన

# గోపిరెడ్డి అనుచరులు



- మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయకుండా టీడీపీ నేతను కిడ్నాప్ చేసిన వైసీపీ రౌడీలు
- ఐదు నెలలుగా జీతాలు అందడం లేదని వైసీపీకే చెందిన విన్నపం
- ఆట స్థలం కోసం వదిలి పెట్టిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన వైసీపీ నేతలు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించిన నేతలు

- వివరాలు 5 లో..

ఉచిత ఇసుకపై తప్పుడు ప్రచారం..

# బాధ్యులపై కఠిన చర్యలు



- మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక
- గత ప్రభుత్వ తప్పిదాల కారణంగానే ఇసుక ఇక్కట్లు
- ఎన్ని ఇబ్బందులున్నా ప్రజలకు ఉచిత ఇసుక అందించి తీరుతాం
- 16 నుండి అందరికీ అందుబాటులో ఇసుక
- ఇసుక కొరత అంటూ సోషల్ మీడియాలో ప్రచారంపై ఆగ్రహం

3

## పిడుగుపాటు మృతులకు

# రూ.5లక్షల సీఎం పరిహారం

[illegible]

### హ్యాండ్లూమ్ క్లస్టర్‌తో మారనున్న

# ధర్మవరం నేతన్నల బతుకులు



- పట్టు పరిశ్రమకు చర్యలు తీసుకోండి
- కేంద్రానికి ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వినతి

[illegible]

# యువగళం హామీలన్నీ అమలు చేస్తాం

- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- చిన్న దేవాలయాలకు పెద్ద సాయం
- ధూప, దీప నైవేద్య సాయం రూ.10 వేలకు పెంపు
- ఇది అందరి క్షేమం కోరే మనసున్న మంచి ప్రభుత్వం

[illegible]



# అసంపూర్తి భవనాల పూర్తికి డీఎంఎఫ్ నిధులు

- అధికారులకు మంత్రి కొల్లు ఆదేశం



[illegible]

## ఉచిత ఇసుకపై తప్పుడు ప్రచారం..

# బాధ్యులపై కఠిన చర్యలు

- మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిక
- గత ప్రభుత్వ తప్పిదాల కారణంగానే ఇసుక ఇక్కట్లు
- ఎన్ని ఇబ్బందులున్నా ప్రజలకు ఉచిత ఇసుక అందించి తీరుతాం
- 16 నుండి అందరికీ అందుబాటులో ఇసుక
- ఇసుక కొరత అంటూ సోషల్ మీడియాలో ప్రచారంపై మంత్రి ఆగ్రహం



[illegible]

చైతన్యరథం

# క్రీడారంగాన్ని ప్రోత్సహించండి



- పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేసిన శాప్ ఛైర్మన్
- మాజీమంత్రి గల్లా అరుణకుమారిని కలిసిన రవినాయుడు
- క్రీడారంగ అభివృద్ధి, ప్రోత్సాహకాలపై చర్చ

చంద్రగిరి (చైతన్య రథం): క్రీడారంగ అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు తోడ్పడితే ఆ రంగం మరింత అభివృద్ధి సాధించ గలదని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్)ఛైర్మన్ అనిమిని రవినాయుడు విజ్ఞప్తి చేశారు. చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం దిగువమాఘం గ్రామంలో మాజీమంత్రి గల్లా అరుణకుమారిని సోమ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత ఆమెకు పుష్పగుచ్ఛాన్నిచ్చి శాలు వాతో సత్కరించారు. అనంతరం శాప్ ఛైర్మన్ రవినాయుడుకి ఆమె అభినందనలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా ఇద్దరూ క్రీడారంగానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ క్రీడారంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, అదేక్రమంలో పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులను భాగస్వామ్యం చేసి క్రీడారంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే యోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. దీనిలో భాగంగానే సామాజిక బాధ్యతతోపాటు సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న పారిశ్రామికవేత్తగా కలిశానని అరుణ కుమారికి అనిమిని వివరించారు. గల్లా కుటుంబం విద్య, క్రీడల ప్రోత్సాహంలో ముందుంటుందనేది అందరికీ తెలిసిన విషయమన్నారు. మాజీమంత్రి గల్లా అరుణకుమారి మాట్లాడుతూ విద్య, క్రీడలను ప్రోత్సహించడం సమాజ శ్రేయస్సుకు దోహదపడుతుందని సానుకూలంగా స్పందించారు. ఇటీవల పేద విద్యార్థులకు అందజేసిన ప్రోత్సాహకాలను వివరించారు. అలాగే క్రీడారంగం అభివృద్ధికి సైతం తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం చంద్రగిరి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు. రవినాయుడి వెంట తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, తెలుగు యువత అధికార ప్రతినిధి తోట వాసు, తెలుగుయువత రాష్ట్ర నాయకులు రంజిత్ నాయుడు, శ్రీరాంబాబీ తదితరులు ఉన్నారు.



ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు సోమవారం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్నారు. ఆలయపాలక మండలి రవినాయుడికి ఘనస్వాగతం పలికింది. వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతించి వేద మంత్రోచ్చరణలమధ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రవినాయుడు మొదటిసారిగా కాణిపాకం వరసిద్ధి వినాయకుడిని దర్శిం చుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబం పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శాప్ ఛైర్మన్‌కు స్వామి చిత్రపటాన్ని అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆలయ ప్రాంగణంలోని గోకులంలో గోపూజలు నిర్వహించారు.

## చదువుల్లోనే కాదు..
# క్రీడల్లోనూ రాణించాలి



- విద్యార్థులకు మంత్రి దుర్గేష్ పిలుపు
- రాజమండ్రిలో హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. సోమవారం రాజమహేంద్రవరం దివాన్‌చెరువులోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ ప్రాంగణంలో 68వ రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ ఛాంపియన్ షిప్ -2024 ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు హ్యాండ్‌బాల్ క్రీడను మరింత ప్రోత్సహించాల్సిన అవసరాన్ని చెబుతూనే, చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమన్నారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని, మన క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న విద్యార్థులకు మంత్రి శు భాకాంక్షలు చెబుతూ.. టోర్నమెంట్ నిర్వహణకు కారణమైన డీఈవో, పీడీలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. టోర్నమెంట్‌ల ద్వారా తూర్పుగోదావరి జిల్లా క్రీడా ప్రతిభ ప్రపంచం నలుమూలలా తెలుస్తుందన్నారు. హ్యాండ్‌బాల్ అద్భుతమైన క్రీడని, రాష్ట్రస్థాయి పోటీగా నిర్వహించడం వల్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందన్నారు. త్వరలోనే బాల్ బ్యాడ్మింటన్, ఇతర క్రీడల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించను న్నట్లు చెప్పారు. ఉమ్మడి 13 జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

వ్యక్తిత్వ వికాసం సాధించాలంటే చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించా లని విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో పాలుపంచుకోవడం ద్వారా శారీరక ధారుఢ్యం, మానసిక వికాసాన్ని పెంచుకోవచ్చున్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తిని మర్చిపోవద్దని అన్నారు. విద్యార్థిదశలోనే గెలుపోటములను సమానంగా స్వీకరిస్తే.. భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. పాఠశాలల్లో క్రీడామైదానాలు ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లు నిర్వహించుకునే అవకాశం కల్పించినందుకు విద్యానికేతన్ యాజమాన్యానికి దుర్గేష్ అభినందలు తెలిపారు. కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ యాజమాన్యం విజయప్రకాష్, అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రగతిపథంలో పరిగెత్తిస్తాం

- ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం
- అట్టహాసంగా బాధ్యతల స్వీకారం
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఛైర్మన్



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్‌ఛైర్మన్‌గా పిఎస్ మునిరత్నం ఆర్టీసీ హౌస్‌లో అధికారుల సమక్షంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలకు సైతం ఆర్టీసీ బస్సులను నడుపుతున్న ఘనత ఆర్టీసీకే దక్కు తుందన్నారు. గ్రామీణ ప్రాంత పేదలు ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉచిత బస్సు పథకాన్ని ముఖ్య మంత్రి ఆదేశాలతో అమలు చేయడం జరుగుతుంద న్నారు. రాష్ట్రానికి ఒక విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అతి ముఖ్య మైన ఆర్టీసీ వైఎస్ ఛైర్మన్ పదవి అప్పగించారన్నారు. పదవికి వన్నె తెచ్చేలా.. ఆర్టీసీ సంస్థ అభివృద్ధి బాటలో పయనించేలా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలసి కృషి చేస్తానన్నారు. సీఎం నారా చంద్రబాబు కుప్పం నియోజకవర్గానికి ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఉందన్నారు. నాకు పదవి దక్కడం కుప్పం సెగ్మెంట్‌కే తలమానికమన్నారు. ప్రతి క్రైసిస్‌ని అవకాశంగా మలచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నార న్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ముందుకి తీసుకెళ్లగల సమర్థత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉందని, ఇలాంటి ముఖ్యమంత్రి సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. 2047నాటికి ఆంధ్రను తలమానికంగా నిలిపేలా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. ఆర్టీసీని కార్మికులు, ఉద్యోగుల సహకారంతో అభివృద్ధిలో ముందుకు నడిపేలా పనిచేస్తామన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ 50 వేలమంది కార్మికులతో ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు కార్మికులకు అభినందనలు తెలియజేశారు.

ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావుతో కలిసి, వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం విజయవాడ వరదల్లో ఏపీఎస్ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది 130 మందికి రూ.1500 విలువగల నిత్యావసర సరుకుల కిట్‌ను ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల యూనియన్ తరఫున అందించారు. తోటివారు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి సాయం అందించడం మంచి పరిణామమని ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు వ్యాఖ్యానించారు. వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ విజయవాడ వరదల్లో సింగ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని.. ముఖ్యమంత్రి రేయింబవళ్లు పనిచేసి ఆయా ప్రజలు మమూలు స్థితికి వచ్చేలా చేశారన్నారు. సహ ఉద్యోగులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవడం మానవత్వానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఈ ప్రశ్నలకు సమాధానమేది జగన్‌రెడ్డి?

గత జగన్‌రెడ్డి ప్రభుత్వం విధ్వంసం, నిరంకుశత్వం, దోపిడీ ప్రజలను విసిగిపోయేలా చేసింది. దాని ఫలితమే ఆ పార్టీని 11 సీట్లకే పరిమితం చేసి బుద్ధి చెప్పారు. రాష్ట్ర చరిత్రలో దారుణమైన ఓటమిని చవిచూసినా జగన్‌రెడ్డి తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. సైకో నైజం ఉన్న ఆయనలో మార్పు వస్తుందనుకోవడం కూడా పొరపాటే అవుతుంది. నాడు తండ్రి అధికారం అడ్డం పెట్టుకుని లక్షల కోట్లు దోచేసిన జగన్‌రెడ్డి... ఒక్క ఛాన్స్ అంటూ మభ్యపెట్టి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా "కాదేది దోపిడీకి అనర్హం" అన్న రీతిలో రాష్ట్రాన్ని లూటీ చేసిందే కాక ఆలయాల్లో పవిత్రతను మంటగలిపాడు.





**తిరుమల లడ్డూ కల్తీ-భక్తుల మనోభావాలపై దాడి**

జగన్మోహన్‌రెడ్డి దోపిడీకి సాక్షాత్తూ కలియుగ దైవం తిరుమల వెంకటేశ్వరస్వామి కూడా బాధితుడిగా మారిన వైనం యావత్ హిందూ భక్తులను కలిచి వేసింది. అలిపిరి మెట్ల దారిలో వచ్చే భక్తులపై జంతువులు దాడి చేస్తుంటే చిన్న చేతి కర్ర ఇచ్చి చేతులు దులుపుకున్న వైసీపీ నేతలకు ఈ రోజు భక్తులు గుర్తుకురావడం హాస్యాస్పదంగా ఉంది. అదేవిధంగా తిరుమల వసతి గదుల్లో వైసీపీ పార్టీ ప్రచార స్టిక్కర్లు అంటించటం, తిరుమల కొండ మీదకు వెళ్లే బస్సు టికెట్ మీద అన్య మత ప్రచారం, అన్యమతస్తులకు ఉద్యోగాలు, సేవా టిక్కెట్లు, దర్శన టికెట్లు, ప్రసాదాలు అన్నింటిలో బ్లాక్ మార్కెట్ నడిపి కోట్లు దండుకోవటం వంటి పాపాలతో తిరుమల పవిత్రత దెబ్బతీసిన జగన్‌రెడ్డి అండ్ కోకు హిందూ మతం గొప్ప తనం, తిరుమల పవిత్రత ఇప్పు డు గుర్తుకువచ్చిందా? వైసీపీ ప్రభుత్వం పాలనలో తిరుమలను అక్రమాల పుట్టగా మార్చుకుని నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు. విచిత్ర కంపెనీలతో చీకటి ఒప్పందాలు చేసుకుని ఎటువంటి లోతైన విచారణ జరపకుండా టెండర్లు కట్టబెట్టారు. తిరుమల ప్రసాదం లో కల్తీ నెయ్యి కలిపి హిందూ భక్తుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీసిన అప్పటి జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈఅక్రమాల ను కప్పిపుచ్చడానికి నానారకాల ప్రయత్నాలు చేస్తోంది.

**తిరుమల ప్రక్షాళనతో తవ్వే కొద్దీ వైసీపీ అక్రమాలు**

తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అవినీతి.. అక్రమాలు, టెండర్ల నిబంధనలను పక్కనబెట్టి ఏఆర్ డెయిరీ, వైష్ణవి సంస్థలతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం, దేవుడి ఆస్తు లను నాశనం చేయడం మాత్రమే కాకుండా, హిందూ భక్తుల మనోభావాలను అవహేళన చేసి తిరుమల పవిత్రతను జగన్మోహన్‌రెడ్డి అతని నేర బృందం భ్రష్టు పట్టించారనడానికి నిదర్శనం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే "తిరుమల ప్రక్షాళన" మొదలైంది. ఈ ప్రక్షాళనలో భాగంగా గత పాలకమండలి చేసిన పాపాలు తవ్విన కొద్దీ బయటపడుతున్నాయి. చేసిన తప్పుకు ప్రాయశ్చిత్తం చేసుకోకపోగా లడ్డూల నాణ్యతపై ప్రశ్నలు లేవనెత్తిన ముఖ్యమంత్రి చంద్రబాబుపై తన విష పత్రిక ద్వారా అసత్య ప్రచారం చేస్తూ యథావిధిగా విషం కక్కుతుండటం సిగ్గుచేటు.

**బొంకు రాజకీయం చేస్తున్న జగన్‌రెడ్డికి సూటి ప్రశ్నలు**

- సీబీఐ విచారణ మీరే కోరారు... మరి ఎందుకు భయపడుతున్నారు? నిజాలు బయటకు వస్తాయనే భయం పట్టుకుందా?
- ఏ తప్పు చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వం వేసిన విజిలెన్స్ విచారణ వద్దని, అసలు దేశం మొత్తం మీద లడ్డూ ప్రసాదం గురించి మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలని ఎందుకు కోర్టు మెట్లు ఎక్కారు?
- రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌కు ఇద్దరు సీబీఐ అధికారులను, ఫుడ్ సేఫ్టీ అధికా రిని జత చేసి స్వతంత్ర దర్యాప్తు వేస్తే అహంకారంతో "సిట్ లేదు బిట్ లేదు" అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పునే అవహేళన చేస్తారా?
- మీ పాలనలో టెండర్ నిబంధనలు ఎందుకు మార్చారు? కాసులకు కక్కుర్తి పడి చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని టెండర్లను విచారణ లేకుండా కట్టబెట్టారా..లేదా?
- మీరు గద్దెనెక్కిన నాటి నుంచి తిరుమలను మీ అక్రమ సంపాదనకు అడ్డాగా మార్చుకుంది నిజం కాదా?
- కంకణం కట్టుకుని మరీ తిరుమల పవిత్రతను మంటగొల్పి భక్తులను కొండ మీదకు రాకుండా చేశారా లేదా?
- భోలే బాబా డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీ కిలో రూ.355కు నెయ్యి కొని, వేల కిలోమీటర్ల రవాణా ఖర్చులు భరించి కిలోకు రూ.35.20 నష్టం భరించి 10 లక్షల కిలోల నెయ్యిని టీటీడీకి కిలో రూ.319.80కి సరఫరా చేయగలదా? ఏ కల్తీ చేయకుండా సరఫరా చేసేందుకు ముందుకొస్తుందా?
- ఆరు టన్నుల నెయ్యి స్టోరేజీతో 16 టన్నుల కెపాసిటీ గల లారీలను ఏఆర్ ఫుడ్స్ ఎలా నింపగలదు?
- అసలు ఆ సంస్థకు భారీగా నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం లేదని తెలిసి ఎందుకు టెండర్ ఇచ్చారు?
- మీ బంధు వర్గంతో నిండిపోయిన పాలక మండలి పెద్దలు కుమ్మక్కవకపోతే ఇంత పాపం జరిగేదా?
- కేవలం 500 కి.మీ దూరంలో ఉన్న టీటీడీకి నెయ్యి సరఫరా చేసేందుకు ఎనిమిది రోజులు ఎందుకు పట్టింది?
- కేవలం కొన్ని కంపెనీలకే ఎందుకు ప్రాధాన్యం ఇచ్చారు? అర్హత లేకపోయినా ఏఆర్ డెయిరీకి మాత్రమే టెండర్లు ఎందుకు ఇచ్చారు?
- కేవలం రాజకీయ దుర్బుద్ధితో వెంకటేశ్వర స్వామి మీద నమ్మకం లేని గ్యాంగ్‌ను తెచ్చి అందలం ఎక్కించింది తిరుమల పవిత్రతను మంటగొల్పి మత విశ్వాసాలను రెచ్చగొ ట్టడానికి కాదా?
- ఫ్యాటీ యాసిడ్ టెస్టింగ్‌కు అవసరమైన పరికరాలు టీటీడీకి లేవని తెలిసి కల్తీ చేసేందు కు కంపెనీలతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారా..లేదా?
- పవిత్రమైన స్వామివారి ప్రసాదానికి ఉపయోగించే ఆవు నెయ్యిని ఇత్తడి, రాగి అంటూ పొన్నవోలు చెత్త మాటలకు మీ సమాధానం?
- అన్య మతాన్ని తిరుమలపై ప్రచారం ఎందుకు చేశారు?
- 2023 అక్టోబరులో కిలో రూ.428కి ఇవ్వలేమన్న ఏఆర్ డెయిరీ నాలుగు నెలలు తిరక్కుండానే 2024 మార్చిలో రూ.320 చొప్పున 10 లక్షల కిలోల నెయ్యి సరఫరాకు కాంట్రాక్టు ఎలా దక్కించుకుంది?

పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపి భక్తుల మనోభావాలను దారుణంగా దెబ్బతీసిం దే కాకుండా ఆ పాపాన్ని దాస్తూ చట్టాలను సవాలు చేసే విధంగా జగన్మోహన్‌రెడ్డి అండ్ గ్యాంగ్ వ్యవహ రిస్తోంది. ఇప్పటికైనా జగన్ తన తీరును మార్చుకోక పోతే 11 సీట్లు కాస్తా ఒకటి అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అనటంలో సందేహం లేదు.

- స్వరూప,
అనలిస్ట్

# రోడ్ల మరమ్మతులకు రూ.290 కోట్లు

- **తొలిదశలో 1393 రోడ్లపై 7071 కి.మీమేర మరమ్మతులు**
- **వరదలతో దెబ్బతిన్న రోడ్లకు రూ.186 కోట్లు విడుదల**
- **ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడి**
- **రహదారుల నిర్వహణపై ఎస్ఆర్ఎం వర్సిటీలో వర్క్‌షాప్**



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్ అండ్ బి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన 7071 కి.మీమేర 1393 రోడ్లను గుంతలరహిత రహదారులుగా మార్చేందుకు రూ.290 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. 'రాష్ట్ర రహదారుల నిర్వహణ, పునరావాసం- సవాళ్లు మరియు ఉత్తమ పద్ధతులు' అంశంపై సోమవరం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది. రోడ్లు భవనాలశాఖ, ఏపీ ఎస్ఆర్ఎం, సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లు సంయుక్తంగా వర్క్‌షాప్‌ను నిర్వహించాయి. ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో మంత్రి జనార్ధన్‌రెడ్డి తన వీడియో సందే శాన్ని అందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రహదారు లను గుంతలరహిత రోడ్లుగా మార్చేందుకు సరికొత్త టెక్నాలజీతో ముందుకు సాగుతున్నామని, ఈ విషయం లో ప్రభుత్వానికి ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజి నీర్లు టెక్నాలజీపరంగా సంపూర్ణ సహకారం అందిం చేందుకు ముందుకు రావడం, ఎంవోయూ కుదుర్చు కోవడం శుభపరిణామమ న్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186 కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధినుంచి విడుదల చేయడం జరిగిందని మంత్రి వివరించారు. కార్యక్రమంలో కాంతిలాల్ దండే మాట్లాడుతూ గడచిన కొన్నేళ్లుగా రాష్ట్రంలో రోడ్లు అధ్వాన స్థితికి చేరాయని, వీటి నిర్వహణ, పునరుద్ధరణకు ప్రభుత్వం అసోం,గుజరాత్ రాష్ట్రాల్లో అధ్యయనం చేసిందన్నారు. సరికొత్త టెక్నాలజీతో రోడ్లను బాగు చేసేందుకు ప్రణా ళికలు సిద్ధం చేశామన్నారు. రానున్న కాలంలో ఏడా దికి 9వేల కిలోమీటర్ల మేరకు రోడ్లు బాగు చేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. రోడ్ల నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరిం చేందుకు అవసరమైన టెక్నాలజీ రూపకల్పనలో శాస్త్రీయ పరిశోధనకు సహకారం అందిస్తోన్న ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజినీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎస్ఐ ఆర్) డైరెక్టర్ ప్రొఫెసర్ మనోరంజన్ పారిదా రోడ్ల నాణ్యతకు సంబంధించిన పరిశోధనలను వివరిం చారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా, ఆర్ అండ్ శాఖ ఇంజినీర్ ఇన్‌చీఫ్ నయిముల్లా తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రోడ్ల సమగ్రాభివృద్ధి, నిర్వహణకు అవ సరమైన నిర్ణయాలను వర్క్‌షాప్‌లో తీసుకున్నారు. కార్యక్రమంలో స్టేట్ హైవేస్ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, వర్క్‌షాప్ కన్వీనర్ ఉమామహేశ్వర రావు, బిల్డర్స్ అసోసియేషన్ ఏపీ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, వి వెంకటేశ్వరరావు, ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజినీర్లు డాక్టర్ రవితేజ, డాక్టర్ ప్రణవ్, డాక్టర్ భరత్‌సహా ఆర్ & బీ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# టీడీపీ కండువా కప్పుకున్న కమలాపురం నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు!

### ◆ఆహ్వానించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం (చైతన్యరథం): నియోజకవర్గంలోని, కమలాపురం నగర పంచాయతీకి చెంన చైర్మన్ మర్పూర మేరి, 3వ వార్డు కౌన్సిలర్ షేక్ నూరి, 7వ వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి, 11వ వార్డు కౌన్సిలర్ ఝాన్సి, 17వ వార్డు కౌన్సిలర్ నాగమణి తదితరులు సోమవారం టీడీపీలో చేరారు. వారికి కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ... కమలాపురం నగర పంచాయతీని అభివఅద్ధి చేసేందుకు దాదాపు రూ.100 కోట్లతో ప్రణాళికలు రూపొందించామని, ముఖ్యమంత్రి నిధులు



విడుదల చెయ్యడానికి సంసిద్ధత తెలియజేసారని తెలిపారు. కమలాపురంని నగర పంచాయతీగా మార్చడం వల్ల ప్రజలు పన్నులతో ఇబ్బంది పడుతున్నారని, త్వరలోనే గ్రామ పంచాయతీగా మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి మాట్లాడుతూ... డెవలప్మెంట్ అంటే కమలాపురం పంచాయతీలాగా వుండాలి అనే స్థాయికి తీసుకువెళ్తామని తెలియజేశారు. త్వరలోనే కమలాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జిని పట్టలెక్కించి పూర్తి చేస్తామని తెలియజేశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటామని, కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా డెవలప్మెంట్ చేసి చూపెడతామని తెలియజేశారు. కమలాపురం నగర పంచాయతీ చైర్మన్ మేరి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివఅద్ధిని మరియు కమలాపురం నియోజకవర్గ అభివఅద్ధికి ఎమ్మెల్యే శ్రీ పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి గారు చూపుతున్న చొరవను చూసి తాము తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కమలాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలినడకన విజయవాడ దుర్గమ్మ గుడికి

### ◆వేగుళ్ల జోగేశ్వరరావు గెలుపుతో మొక్కులు తీర్చుకున్న కార్యకర్తలు



మండపేట (చైతన్యరథం): కపిలేశ్వరపురం మండలం, వాకతిప్ప గ్రామానికి చెందిన అల్లూరి రామకఅష్ణ చౌదరి, కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన పువ్వుల వీరవెంకట సత్యప్రసాద్ (చిట్టిబాబు)లు విజయవాడ శ్రీకనక దుర్గమ్మవారి దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు. ఎన్నికలముందు కూటమి ప్రభుత్వం రావాలని, మండపేట ఎమ్మెల్యేగా వేగుళ్ల జోగేశ్వరరావు 4వసారి గెలవాలని మొక్కుకోవడంతో తమ కోరిక నెరవేరిన కారణంగా సోమవారం ఉదయం విజయవాడకు పాదయాత్రగా బయలుదేరారు. తొలుత మండపేట వేగుళ్ళ వీర్రాజు సెంటర్ (కలువపువ్వు సెంటర్) నందు కనకదుర్గమ్మ గుడిలో రామకఅష్ణ చౌదరి, చిట్టిబాబులతో కలసి ఎమ్మెల్యే వేగుళ్ళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ యాత్రను ఎమ్మెల్యే వేగుళ్ల ప్రారంభించారు. 5 రోజులపాటు సాగే యాత్రలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని ఎమ్మెల్యే ఆ అమ్మవారిని ప్రార్ధించారు. ఈ సందర్భంగా అల్లూరి రామకఅష్ణ చౌదరి మాత్లాడుతూ... ఎమ్మెల్యే గా వేగుళ్ళ గెలుపొందాలని తన మొదటి మొక్కుగా జులై 19న తిరుమల పాదయాత్ర మొదలు పెట్టి దిగ్విజయంగా పూర్తి చేయటం జరిగిందన్నారు. అదే విధంగా తన రెండవ మొక్కుగా సోమవారం పువ్వుల చిట్టిబాబుతో కలసి విజయవాడ కాలినడకన వెళ్ళటం జరుగుతుందన్నారు. విజయవాడ అనంతరం అన్నవరం వెళ్ళనున్నట్లు రామకఅష్ణ చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు ముత్యాల వెంకట్రావు, కాళ్ళకూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెపించాలి

### ◆పిలుపునిచ్చిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం) : రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ని గెలిపించేందుకు నంగామ నియోజకవర్గంలో శ్రేణులు అందరూ కష్టపడి పనిచేయాలని నంగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం నాడు స్థానిక కాకాని నగర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి కఅష్ణ - గుంటూరు గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఓటమి అభ్యర్థి ఆలపాటి రాజా, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు,ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు నియోజకవర్గ ముఖ్య నేతలు పట్టణ పోలింగ్ బూత్ ఇన్చార్జ్లతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... ఆలపాటి రాజా మంత్రిగా, ఎమ్మెల్యేగా పార్టీకి ఎనలేని సేవలంచారని ఎంతో సౌమ్యమైన వ్యక్తి అని తెలిపారు. పట్టభద్రుల ఓట్లను షెడ్యూల్లోగా అధికంగా చేర్పించాలన్నారు. ఇప్పటి నుంచే అభ్యర్థి గెలుపునకు అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన సూపర్ -6 పథకాలను అమలు చేసి తీరుతుందని ఇప్పటికే పెన్షన్ను రూ.1000 పెంచి అంచడం జరిగిందని, అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని, నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ అంంచదంతోపాటు మహిళలకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు అంస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు క్లస్టర్ యూనిట్ ఇన్ ఛార్జ్లు, నంగామ పట్టణ పోలింగ్ బూత్ ఇన్ ఛార్జ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంతో అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ లభించింది

### ◆నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధానకార్యదర్శి చేజర్ల

కావలి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. అనేక వత్తిడులు తట్టుకొని ఇటీవల జరిగిన ఎన్నికల్లో శాసనసభ్యునిగా కావ్య కృష్ణారెడ్డికు, పార్లమెంట్ సభ్యునిగా వీపీఆర్కు భారీ మెజారిటీ ఇచ్చిన ఇస్కపల్లి టీడీపీ, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం కావలి నియోజకవర్గం,అల్లూరు మండలం ఇస్కపల్లి లో అల్లూరు మండలం టీడీపీ అధ్యక్షుడు బండి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ... ఇస్కపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇటీవల జరిగిన ఎన్నికల్లో, అనేక వత్తిడులు తట్టుకొని శాసనసభ్యునిగా కావ్య కృష్ణారెడ్డికు, పార్లమెంట్ సభ్యునిగా వీపీఆర్కు ఈ గ్రామంలో భారీ మెజారిటీ తీసుకొచ్చారని అన్నారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొని మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి భారీ మెజారిటీ తీసుకొచ్చిన ఈ గ్రామస్తులు అందరికీ జిల్లా తెలుగుదేశం పార్టీ తరుపున అభినందనలు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం అయిన అన్ని వ్యవస్థలను చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నారు. ఈ గ్రామం నుండి రాజకీయ జీవితం ప్రారంభించిన బీద రవిచంద్ర గారు, మీ అందరి సహకారంతో రాష్ట్ర నాయకుడిగా ఎదిగి నేడు రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. బీద రవిచంద్ర ఇస్కపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దారు.ఈ గ్రామ అభివృదిలో బీద కుటుంబ సభ్యులు పాత్ర ఎనలేనిది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండలను మింగిన అనకొండ కాకాణి

### ◆కోర్టులో ఫైళ్లు లేపేసిన గజదొంగ గోవర్ధన్ రెడ్డి
### ◆మండిపడ్డ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ

నెల్లూరు (చైతన్యరథం): "కొండలను మింగిని అనకొండ కాకాణి, కోర్టులో ఫైళ్లు లేపేసిన గజదొంగ గోవర్ధన్ రెడ్డి, నకిలీ డాక్యుమెంట్ల ముఠాలకు, కల్తీ మద్యం మాఫియాకు లీడర్ కూడా ఆయనే. వైసీపీ హయాంలో ఆయన తవ్విన గ్రావెల్ గుంతలను సోమిరెడ్డికి ఆపాదించే కుట్రకు తెరలేపాడు" అని నెల్లూరు టీడీపీ నేత, ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ... "అధికారులను బ్లాక్ మెయిల్ చేసి నేరాలు ఘోరాలకు శిక్ష తప్పించుకునే ప్రయత్నంలో ఉన్న కాకాణి ఎన్ని వేషాలు వేసినా చేసిన పాపాలకు శిక్ష తప్పించుకోలేడు. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. వైసీపీ హయాంలో అష్టకష్టాలు పడిన ప్రజలు ఈ



ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారు. ప్రజల సంతోషం నెల్లూరు జిల్లాలోని తోడేరు రెడ్డికి నచ్చడం లేదు. నిత్యం ప్రెస్మీట్లు పెట్టుకుంటూ ఓ వైపు చంద్రబాబు నాయుడిని, మరోవైపు చంద్రమోహన్ రెడ్డిని తిడుతూ కల్లబొల్లి మాటలు చెబుతున్నాడు. నోటికొచ్చిన అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నంలో ఉన్నాడు. సర్వేపల్లి ప్రజలు కాకాణి ముఖం మీద ఊసి ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారు. శ్మశానానికి మట్టి తోలినా, ప్రజలు సొంత అవసరాలకు తోలుకున్న సోమిరెడ్డి, ఆయన కొడుకు అమ్మేసుకున్నారంటూ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. ఐదేళ్లు ఎమ్మెల్యేగా, రెండేళ్లు మంత్రిగా వెలగబెట్టి ముత్తుకూరులో శ్మశానానికి తట్ట మట్టి తోలకపోయినందుకు కాకాణి సిగ్గుపడాలి. చారిత్రక ప్రాశస్త్యం కలిగిన ప్రభగిరిపట్నంలో కొండలు ఎత్తేయడంతో పాటు దేవుడి విగ్రహాలను కూడా ఆయన వదిలిపెట్టలేదు. వైసీపీ పాలన సమయమంతా ఇసుక, గ్రావెల్, క్వార్ట్జ్ అక్రమ రవాణాతో సొంత ఖజానా నింపుకున్న కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఏరోజూ ప్రజల సమస్యలు పట్టలేదు. అక్రమాలు, అవినీతితో వందల కోట్లు దోచుకుని ఈ రోజు ఇంట్లో కూర్చుని అబద్ధాలు చెప్పుకుంటూ గడిపేస్తున్నాడు. చేసిన పాపాలకు జైలుకు పోవడం తప్పదని తెలియడంతోనే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు రకరకాల అబద్ధాలు చెప్పుకుంటున్నాడు. తాను చేసినట్లే అందరూ దొంగతనాలు, అక్రమ మైనింగ్ చేస్తారని భావిస్తున్నట్టున్నాడు. కాకాణి చేసిన దొంగతనాలు, దోపిడీని వెలుగులోకి తెచ్చిన అధికారులను కూడా బ్లాక్ మెయిల్ చేయడానికి దిగాడు. మా దళిత సోదరుడు ఉదయగిరి నారాయణ హత్య పాపం కూడా కాకాణిదే...ఇక దళితులపై పెట్టిన అక్రమ కేసులు, కక్షసాధింపులకు లెక్కేలేదు. వైసీపీ హయాంలో లెక్కకు మించి పాపాలు చేసిన కాకాణితో పాటు ఆయన చెంచాలు జైలుకు పోవడం ఖాయం." అని మాతంగి కృష్ణ వ్యాఖ్యానించారు.

# హింసా మార్గంలో ఏమీ సాధించలేం

◆జన జీవన స్రవంతిలో కలవాలి

◆మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు

◆మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్ష



న్యూఢిల్లీ: హింసా మార్గంలో ఏమీ సాధించలేమని, జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. హింసా మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టులకు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోం శాఖ మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2023, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్స్ అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, మావోయిస్టు కార్యకలాపాలను కట్టడి చేయడంతోపాటు పోలీస్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాలా బాగా పనిచేశాయని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వికసిత భారత్ సాధించాలంటే గిరిజనులు, ఆదివాసీలు సైతం అందులో భాగస్వాములు కావాలన్నారు. కానీ ప్రభుత్వ ఫలాలు గిరిజనులు, ఆదివాసీలకు అందకుండా మావోయిస్టులు అడ్డుకుంటున్నారని అమిత్ షా మండిపడ్డారు. రహదారులు, టవర్లు, చివరకు విద్య, వైద్యం సైతం వీరికి చేరనివ్వడం లేదన్నారు. అయితే గత కొన్నేళ్లుగా మావోయిస్టు సమస్యను ఎదుర్కొనే విషయంలో మోదీ సర్కార్ గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. 2022లో తొలిసారి మావోయిస్టు హింస కారణంగా జరిగిన మరణాల సంఖ్య 100 కంటే తక్కువ నమోదయిందని వివరించారు. అలాగే మావోయిస్టుల ప్రభావిత గిరిజన ఆదివాసీ ప్రాంతాలకు ప్రభుత్వ ఫలాలు, పథకాలు సైతం వేగంగా చేరుతున్నాయని తెలిపారు.

**ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాదంపై పైచెయ్యి సాధించాం**

మావోయిస్టుల సమస్యను అధిగమించేందుకు బహుముఖ వ్యూహాన్ని సైతం అమలు చేస్తున్నామని అమిత్‌షా తెలిపారు. దీంతో ఈ సమస్యను చాలా సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు సైతం చాలా బాగా పని చేస్తున్నాయన్నారు. ఇక ఎన్‌కౌంటర్‌లలో గాయపడిన భద్రతా బలగాలకు త్వరితగతిన వైద్య చికిత్స అందించేందుకు హెలికాప్టర్ సేవలను వినియోగిస్తున్నామని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో వామపక్ష తీవ్రవాదంపై పైచేయి సాధించామని హోం మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా వివరించారు.

ఈ సమీక్షా సమావేశానికి ఆంధ్రప్రదేశ్ నుంచి హోం శాఖ మంత్రి వంగలపూడి అనితతోపాటు డీజీపీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఉన్నతాధికారులు, జార్ఖండ్, బీహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

# మీకు కష్టమొస్తే మేమున్నాం

◆మాల్దీవులకు పీఎం మోదీ అభయం



న్యూఢిల్లీ: మాల్దీవులకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేందుకు భారత్ ముందుంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసానిచ్చారు. మాల్దీవులతో భారత్‌కు ఉన్న స్నేహం దశాబ్దాల నాటిదని గుర్తు చేశారు. ఐదు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చిన మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో సోమవారం జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఇరువురు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. నరేంద్ర మోదీ, ముయిజ్జు హైద్రాబాద్ హౌస్ నుంచి పలు ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. ఇరుదేశాలు కలిసి పనిచేసేందుకు నిర్ణయించుకోవడంతో పాటు పలు ఎంఓయూలపై సంతకాలు చేశారు. మాల్దీవుల్లోని హనిమాధూ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేను వర్చువల్‌గా ప్రారంభించడంతో పాటు అధికారికంగా 'రూపే కార్డ్ 'ను ప్రవేశపెట్టారు. మాల్దీవుల్లో కొద్దిరోజుల క్రితం రూపే కార్డ్‌ను లాంఛ్ చేశామని, యూపీఐ ద్వారా ఇరుదేశాలు అనుసంధానం కావడానికి ఇప్పుడు సమయం వచ్చిందని ప్రధాని తెలిపారు.

**మేము ముందుంటాం..**

మాల్దీవులకు ఎప్పుడు కష్టమొచ్చినా ఆదుకునేందుకు ముందుండే దేశం భారత్ అని సంయుక్త సమావేశంలో మోదీ పేర్కొన్నారు. కోవిడ్ వ్యాక్సిన్ సరఫరా, మౌలిక సదుపాయల ప్రాజెక్టులకు తాము చేసిన సహాయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాల్దీవులు అధ్యక్షుడు, ఆయన ప్రతినిధి బృందానికి సాదర స్వాగతం చెబుతున్నానని, ఇరుదేశాల మధ్య సంబంధాలు దశాబ్దాల నాటివని అన్నారు. ఇండియాకు అతి సమీప దేశం, సన్నిహిత స్నేహితుడు మాల్దీవులని, సరిహద్దు దేశాలతో భారత్ విధానంలోనూ, సాగర్ విజన్‌లోనూ మాల్దీవులకు కీలక భూమిక ఉందన్నారు. పొరుగు దేశాల పట్ల భారత్ ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉంటుందని, సమగ్ర ఆర్థిక, తీర ప్రాంత భద్రతా భాగస్వామ్యం విషయంలో ఇరుదేశాల మధ్య పరస్పర సహకారం వ్యూహాత్మక దిశలో ముందుకు తీసుకువెళ్లేందుకు ఉభయదేశాలు నిర్ణయించినట్టు చెప్పారు.

**భారత్‌కు ముయిజ్జు థ్యాంక్స్**

పలు ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా మాలే, మాలే ప్రజలకు న్యూఢిల్లీ ఎప్పుడూ చేయూతనిస్తుండటం పట్ల ముయిజ్జు కృతజ్ఞతలు తెలిపారు. మాల్దీవుల అవసరాలకు అనుగుణంగా 400 మిలియన్ డాలర్లు, రూ.300 కోట్ల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకాలు చేసినట్టు చెప్పారు. తమ దేశం సంక్షోభంలో ఉన్నప్పుడల్లా భారత్ స్నేహహస్తం అందిస్తూనే ఉందన్నారు. అందుకు తాము కృతజ్ఞతలు చెప్పుకుంటున్నామన్నారు. మాల్దీవుల్లో సామాజిక-ఆర్థిక, మౌలిక వసతుల అభివృద్ధిలో భారత్ కీలక భాగస్వామి అని చెప్పారు. ఏళ్ల తరబడి భారత్ అందిస్తున్న ఉదార సాయం, సహకారానికి గాను ప్రధాని మోదీ, భారత ప్రభుత్వం, దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.



# పశ్చిమబెంగాల్ బొగ్గు గనిలో పేలుడు

◆ఏడుగురు దుర్మరణం

బీర్భూమ్: పశ్చిమబెంగాల్‌లోని బీర్భూమ్ జిల్లాలో సోమవారం ఓ బొగ్గు గనిలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు చనిపోగా, పలువురు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. గంగారామ్‌చక్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన గనిలో బొగ్గు వెలికితీసేందుకు బాంబులు పెడుతుండగా ఈ పేలుడు సంభవించినట్టు సమాచారం.

కాగా పేలుడు శబ్దంతో కార్మికులు పరుగులు తీశారు. ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అక్కడే చిక్కుకున్న పలువురు కార్మికులను సురక్షితంగా బయటకు తరలించారు. పేలుడు ధాటికి బొగ్గు గని సమీపంలోని పార్కింగ్ వాహనాలు సైతం ధ్వంసమయ్యాయి. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే సైతం సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఇంతవరకూ 3 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.

కోల్‌కతా డాక్టర్ హత్యాచారం కేసులో

# సంజయ్ రాయ్‌పై సీబీఐ ఛార్జ్‌షీట్

న్యూఢిల్లీ: కోల్‌కతాలో పీజీ వైద్యురాలి అత్యాచారం కేసులో సీబీఐ కీలక నివేదికను వెల్లడించింది. ఆర్జీ కార్ కాలేజీలో జరిగిన ఘటనలో సామూహిక అత్యాచారం జరగలేదని సీబీఐ తన నివేదికలో పేర్కొంది. కోల్‌కతా పోలీసు శాఖలో కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేసిన సంజయ్ రాయ్ ఆ కేసులో



ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అయితే పీజీ డాక్టర్‌ను సంజయ్ రాయ్ అత్యాచారం, హత్య చేసినట్లు సీబీఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. సీల్దాలో ఉన్న అదనపు చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో సీబీఐ తన నివేదికను అందజేయనున్నది.

ఆగస్టు 9వ తేదీన ఈ దారుణ సంఘటన జరిగిన సంగతి తెలిసిందే. హాస్పిటల్ విరామ సమయంలో సెమినార్ రూమ్‌లో నిద్రించేందుకు వెళ్లిన పీజీ వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. చార్జ్‌షీట్‌లో గ్యాంగ్ ప్రస్తావన చేయలేదు. రాయ్ ఒక్కడే నేరానికి పాల్పడినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ కేసు ఇంకా విచారణ కొనసాగుతున్నట్లు సీబీఐ అధికారులు వెల్లడించారు.

# రైలు పట్టాల ఫిష్‌ప్లేట్ల తొలగింపు

◆సకాలంలో గుర్తించిన అధికారులు

◆రైలుకు తప్పిన ప్రమాదం

బికనీర్: రైళ్ల ప్రమాదాలను సృష్టించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఇటీవల కాలంలో ఆందోళన కలిగిస్తుండగా, ఇదే తరహా ఘటన తాజాగా రాజస్థాన్‌లోని బికనీర్‌లో సోమవారం చోటుచేసుకుంది. కొందరు దుండగులు రైలు పట్టాలపై ఫిష్‌ప్లేట్లు తొలగించడాన్ని సకాలంలో అధికారులు గుర్తించడంతో ప్రమాదం తప్పింది. బికనీర్ అర్బన్ ప్రాంతంలోని చౌకుంతి ఓవర్‌బ్రిడ్జి కిందనున్న రైల్వే ట్రాక్‌పై ఫిష్ ప్లేట్లు ఊడదీసి కనిపించడాన్ని స్థానికులు గుర్తించడంతో అధికారులు సకాలంలో అక్కడకు చేరుకున్నారు. కాగా, కొందరు యువకులు ఫిష్ ప్లేట్లను తొలగిస్తుండగా స్థానికులు గమనించి గట్టిగా కేకలు వేయడంతో వారు పారిపోయినట్టు తెలిసింది.



అనంతరం రైల్వే అధికారులు, ఆర్‌పీఎఫ్‌కు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలికి చేరుకున్నారు. రైల్వే వర్క్‌షాప్ సిబ్బంది అప్పటికప్పుడు ఫిష్ ప్లేట్లను గట్టిగా బిగించి ట్రాక్‌పై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఫిష్ ప్లేట్లు తొలగించిన అగంతకులను ఇంతవరకూ గుర్తించలేదు. అయితే, ఇది ఎలాంటి కుట్ర కాదని, సమీపంలో మాదకద్రవ్యాలకు అలవాటు పడిన కొందరు యువకుల పనిగా అనుమానిస్తున్నామని రైల్వే అధికారులు తెలిపారు.